# ఇండియన్ పాలిటీ

**1.** పంచాయతీ కాలవ్యవధి (అయిదు సంవత్సరాలు) ముగియడానికి కనీసం ఎన్ని నెలల ముందు ఎన్నికల ప్రక్రియ పూర్తికావాలి?

1) 3 నెలలు
2) 4 నెలలు
3) 5 నెలలు
4) 6 నెలలు

**2.** గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పోటీచేయడానికి ఎంత డిపాజిట్ (ధరావతు) చెల్లించాల్సి ఉంటుంది?

1) జనరల్ అభ్యర్థి రూ. 2,000
2) ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ. 1,000
3) 1, 2 సరైనవి.
4) 1, 2 సరైనవి కాదు

**3.** పంచాయతీ సభ్యుల్లో ఎవరైనా ఒకరు అనర్హతకు గురైనప్పుడు సర్పంచ్ ఆ విషయాన్ని ఎవరికి తెలియజేయాలి?

1) మండల అభివృద్ధి అధికారికి
2) జిల్లా కలెక్టరుకు
3) జిల్లా పంచాయతీ అధికారికి
4) పంచాయతీరాజ్ కమిషనర్‌కు

**4.** అధికార దుర్వినియోగానికి పాల్పడటం వల్ల సర్పంచ్ లేదా ఉపసర్పంచ్ తమ పదవులను కోల్పోతే ......

1) మళ్లీ ఎన్నికల్లో ఆయా పదవులకు పోటీ చేయడానికి అనర్హులు.
2) మళ్లీ ఎన్నికల్లో ఆయా పదవులకు పోటీ చెయ్యొచ్చు.
3) రెండు సంవత్సరాల వరకు ఆయా పదవులకు పోటీ చేయకూడదు.
4) అయిదు సంవత్సరాల వరకు ఆయా పదవులకు పోటీ చేయకూడదు.

**5.** ఉపసర్పంచ్ తన రాజీనామాను ఎవరికి సమర్పించాలి?

1) సర్పంచ్‌కు
2) పంచాయతీ సెక్రటరీకి
3) మండల అభివృద్ధి అధికారికి
4) జిల్లా పంచాయతీ అధికారికి

**6.** ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గితే, అతడిని ఎవరు తొలగిస్తారు?

1) మండల అభివృద్ధి అధికారి
2) జిల్లా కలెక్టర్
3) జిల్లా పంచాయతీ అధికారి
4) పంచాయతీరాజ్ కమిషనర్

**7.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

1) సర్పంచ్‌కు పంచాయతీ సెక్రటరీపై పాలనాపరమైన నియంత్రణ ఉంటుంది.
2) పంచాయతీ సెక్రటరీకి సర్పంచ్‌పై పాలనాపరమైన నియంత్రణ ఉంటుంది.
3) నియంత్రణాధికారం పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది.
4) ఈ విషయంలో స్పష్టత లేదు.

**8.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ సంవత్సరంలో ప్రతి గ్రామ పంచాయతీకీ ఒక సెక్రటరీని ఏర్పాటు చేసింది?

1) 2001, జనవరి 1
2) 2002, జనవరి 1
3) 2003, జనవరి 1
4) 2004, జనవరి 1

**9.** గ్రామ పంచాయతీ తీర్మానాలను ఎవరు అమలు చేస్తారు?

1) పంచాయతీ సెక్రటరీ
2) గ్రామ సర్పంచ్
3) ఇద్దరిలో ఎవరైనా అమలు చెయ్యొచ్చు
4) అవగాహన ద్వారా పని విభజన చేసుకుంటారు



R-17-5-17

**10.** కిందివారిలో పంచాయతీ ఆస్తులు, భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ఎవరిది?

1) జిల్లా కలెక్టర్ 2) సర్పంచ్

3) పంచాయతీ సెక్రటరీ 4) సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ

**11.** కిందివాటిలో పంచాయతీ సెక్రటరీ విధులేవి?

1) పంచాయతీ రికార్డుల నిర్వహణ 2) జనన మరణాల నమోదు

3) వివాహాల నమోదు 4) అన్నీ

**12.** కిందివాటిలో గ్రామ పంచాయతీ విధి కానిది ఏది?

1) అంటువ్యాధుల నివారణ 2) వీధిదీపాల ఏర్పాటు

3) పన్నులు విధించడం 4) శిక్షలు విధించడం

**13.** రాజీవ్‌గాంధీ పంచాయత్ సశక్తీకరణ అభియాన్ పథకం ఏ ప్రణాళికా కాలంలో అమల్లోకి వచ్చింది?

1) 10వ 2) 11వ 3) 12వ 4) 9వ

**14.** మండల పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కో-ఆప్టెడ్ సభ్యుడు తమ రాజీనామాలను ఎవరికి సమర్పించాలి?

1) జిల్లా కలెక్టర్‌కు 2) మండల అభివృద్ధి అధికారికి

3) జిల్లా పంచాయతీ అధికారికి 4) జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారికి

**15.** కిందివారిలో మండల పరిషత్‌కు శాశ్వత ఆహ్వానితులు ఎవరు?

1) మండలానికి చెందిన అసెంబ్లీ సభ్యుడు (MLA)

2) మండలానికి చెందిన లోక్‌సభ సభ్యుడు (MP)

3) మండల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యుడు (MPTC)

4) జిల్లా పరిషత్ ఛైర్మన్

**16.** మండలానికి సంబంధించి ప్రధాన కార్యనిర్వహణాధికారి ఎవరు?

1) మండల పరిషత్ అధ్యక్షుడు

2) మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO)

3) మండల రెవెన్యూ అధికారి (MRO)

4) జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుడు (ZPTC)

**17.** మండల, జిల్లా పరిషత్ అధ్యక్షుల పదవులు ఖాళీ ఏర్పడి, నూతన అధ్యక్షులు ఎన్నికైన సందర్భంలో .....

1) నూతన అధ్యక్షుడు అయిదు సంవత్సరాలపాటు పదవిలో ఉంటాడు.

2) మిగిలిన కాలానికి మాత్రమే పదవిలో కొనసాగుతాడు.

3) పదవీకాలం కలెక్టర్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

4) పంచాయతీరాజ్ కమిషనర్ నిర్ణయం తీసుకుంటాడు.

**18.** కిందివారిలో జిల్లా పరిషత్‌లో శాశ్వత ఆహ్వానితులు ఎవరు?

1) జిల్లా కలెక్టర్ 2) మండల పరిషత్ అధ్యక్షుడు

3) జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ 4) అందరూ

**19.** జిల్లా పరిషత్‌కు మైనారిటీ వర్గం నుంచి ఎంత మందిని కో – ఆప్ట్ చేసుకుంటారు?

1) 1 2) 2 3) 3 4) 4

**20.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

1) జిల్లా పరిషత్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లపై ఒకసారి మాత్రమే అవిశ్వాసతీర్మానాన్ని ప్రవేశపెట్టాలి

2) పదవిలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల తర్వాత మాత్రమే ప్రవేశపెట్టాలి

3) 1, 2 సరైనవి

4) రెండూ సరైనవి కావు

**21.** కిందివాటిలో గ్రామసభ విధి కానిది ఏది?

1) గ్రామపంచాయతీకి సంబంధించిన వార్షిక పరిపాలన.

2) ఆడిట్ నివేదికలను పరిశీలించడం, ఆమోదించడం.

3) అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేయడం.

4) అంటువ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవడం.

**22.** జిల్లా ప్రణాళికా కమిటీ/ బోర్డులో మొత్తం సభ్యుల సంఖ్య ఎంత?

1) 30 2) 25 3) 20 4) 40

**23.** జిల్లా ప్రణాళికా కమిటీ/ బోర్డు కార్యదర్శి ఎవరు?

1) జిల్లా కలెక్టర్ 2) జిల్లా పంచాయతీ అధికారి

3) జిల్లా పరిషత్ ఛైర్మన్ 4) జిల్లా మంత్రి

**24.** జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి?

1) జిల్లా కలెక్టర్ 2) జిల్లా మంత్రి 3) జిల్లా పరిషత్ ఛైర్మన్ 4) ఎవరూ కాదు

**25.** రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాలో కళ్లు, చెవులు, చేతులుగా ఎవరు పనిచేస్తారు?

1) జిల్లా మంత్రి 2) సంబంధిత జిల్లా ప్రజలు

3) జిల్లా కలెక్టర్ 4) జిల్లాపరిషత్ ఛైర్మన్

**26.** కిందివారిలో గ్రామపాలనలో ముఖ్య కార్యనిర్వాహకుడు ఎవరు?

1) పంచాయతీ సెక్రటరీ 2) గ్రామ సర్పంచ్

3) వార్డు మెంబర్ 4) సీనియర్ పంచాయతీ సభ్యుడు

**27.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వంశపారంపర్యంగా వచ్చే గ్రామాధికారుల పదవులను ఏ సంవత్సరం నుంచి రద్దు చేసింది?

1) 1983 2) 1984 3) 1985 4) 1986

**28.** కింది అంశాలను జతపరచండి.

| అంశం | వ్యక్తి |
|---|---|
| ఎ) రాజ్యాంగ పరిషత్ ఉపాధ్యక్షుడు | i) బి.ఎన్. రావు |
| బి) రాజ్యాంగ రచన కాలీగ్రాఫర్ | ii) హెచ్.సి. ముఖర్జీ |
| సి) రాజ్యాంగ ముఖ్య సలహాదారుడు | iii) ప్రేమ్ బెహారి నారాయణ్ రైజ్దా |
| డి) రాజ్యాంగ పరిషత్ భావనను మొదట ప్రతిపాదించింది | iv) ఎం.ఎన్. రాయ్ |

1) ఎ-ii, బి-iii, సి-i, డి-iv 2) ఎ-ii, బి-iii, సి-iv, డి-i

3) ఎ-i, బి-ii, సి-iii, డి-iv 4) ఎ-iv, బి-i, సి-ii, డి-iii

www.eenadupratibha.net

**29.** కింది అంశాలను జతపరచండి.

| అంశం | దేశ రాజ్యాంగం |
|---|---|
| ఎ) న్యాయ సమీక్ష | i) అమెరికా |
| బి) బలమైన కేంద్ర ప్రభుత్వం | ii) కెనడా |
| సి) ప్రాథమిక విధులు | iii) రష్యా |
| డి) ఉమ్మడి జాబితా | iv) ఆస్ట్రేలియా |

1) ఎ-iv, బి-ii, సి-iii, డి-i
2) ఎ-i, బి-ii, సి-iii, డి-iv
3) ఎ-i, బి-ii, సి-iv, డి-iii
4) ఎ-ii, బి-i, సి-iii, డి-iv

**30.** కింది అంశాలను జతపరచండి.

| అంశం | ప్రకరణలు |
|---|---|
| ఎ) పంచాయతీల నిర్మాణం | i) 245 నుంచి 263 |
| బి) మున్సిపాలిటీల నిర్మాణం | ii) 244, 244 A |
| సి) షెడ్యూల్డ్, ట్రైబల్ ప్రాంతాలు | iii) 243 A నుంచి 243 O వరకు |
| డి) కేంద్ర-రాష్ట్ర శాసన, పరిపాలనా సంబంధాలు | vi) 243 P నుంచి 243 ZG వరకు |

1) ఎ-i, బి-ii, సి-iii, డి-iv
2) ఎ-ii, బి-i, సి-iii, డి-iv
3) ఎ-iii, బి-iv, సి-ii, డి-i
4) ఎ-iii, బి-iv, సి-i, డి-ii

**31.** కింది అంశాలను జతపరచండి.

| అంశం | రాజ్యాంగ భాగం |
|---|---|
| ఎ) సహకార సంస్థల ఏర్పాటు | i) IX B |
| బి) షెడ్యూల్డ్, ట్రైబల్ ప్రాంతాలు | ii) X |
| సి) మున్సిపాలిటీలు | iii) IX A |
| డి) ప్రాథమిక విధులు | iv) IV A |

1) ఎ-i, బి-ii, సి-iii, డి-iv
2) ఎ-i, బి-ii, సి-iv, డి-iii
3) ఎ-ii, బి-i, సి-iii, డి-iv
4) ఎ-ii, బి-iv, సి-i, డి-iii

**32.** కింది అంశాలను జతపరచండి.

| అంశం | షెడ్యూల్ |
|---|---|
| ఎ) కేంద్ర–రాష్ట్రాల మధ్య అధికార విభజన | i) VII |
| బి) పార్టీ ఫిరాయింపుల చట్టం | ii) V |
| సి) షెడ్యూల్డ్ తెగలు, ప్రాంతాల పాలన | iii) X |
| డి) పంచాయతీల అధికారాలు, విధులు | iv) XI |

1) ఎ-i, బి-ii, సి-iii, డి-iv
2) ఎ-i, బి-iii, సి-ii, డి-iv
3) ఎ-i, బి-iii, సి-iv, డి-ii
4) ఎ-ii, బి-i, సి-iii, డి-iv

www.eenadupratibha.net

**33.** కింది అంశాలను జతపరచండి.

| అంశం | జీతాలు |
|---|---|
| ఎ) గవర్నర్ | i) రూ. 1,10,000 |
| బి) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి | ii) రూ. 90,000 |
| సి) సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి | iii) రూ. 1,00,000 |
| డి) ఉపరాష్ట్రపతి | iv) రూ. 1,25,000 |

1) ఎ-i, బి-ii, సి-iii, డి-iv
2) ఎ-iv, బి-i, సి-ii, డి-iii
3) ఎ-i, బి-ii, సి-iv, డి-iii
4) ఎ-iv, బి-i, సి-iii, డి-ii

**34.** కింది అంశాలను జతపరచండి.

| అంశం | ప్రకరణ |
|---|---|
| ఎ) లోక్‌సభలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు | i) 338 A |
| బి) షెడ్యూల్డ్ తెగలకు ప్రత్యేక కమిషన్ | ii) 330 |
| సి) షెడ్యూల్డ్ తెగల నిర్వచనం | iii) 342 |
| డి) షెడ్యూల్డ్ ప్రాంతాల పరిపాలన, షెడ్యూల్డ్ తెగల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వ నియంత్రణ | iv) 339 |

1) ఎ-ii, బి-i, సి-iv, డి-iii
2) ఎ-ii, బి-i, సి-iii, డి-iv
3) ఎ-i, బి-ii, సి-iii, డి-iv
4) ఎ-iii, బి-iv, సి-i, డి-ii

**345.** కింది అంశాలను జతపరచండి.

| అంశం | సంబంధిత కేసు |
|---|---|
| ఎ) న్యాయసమీక్షకు సంబంధించిన మొట్టమొదటి కేసు | i) ఎస్.పి. గుప్తా |
| బి) ప్రాథమిక హక్కులను సవరించకూడదు | ii) గోలక్‌నాథ్ |
| సి) రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతం | iii) కేశవానంద భారతి |
| డి) న్యాయమూర్తుల నియామక పద్ధతి, సంప్రదింపులు | iv) చంపకం దొరైరాజన్ |

1) ఎ-i, బి-ii, సి-iii, డి-iv
2) ఎ-ii, బి-i, సి-iii, డి-iv
3) ఎ-iv, బి-ii, సి-i, డి-iii
4) ఎ-iv, బి-ii, సి-iii, డి-i

## జవాబులు

1-1; 2-3; 3-3; 4-3; 5-3; 6-4; 7-1; 8-2; 9-1; 10-3; 11-4; 12-4; 13-3; 14-4; 15-4; 16-2; 17-2; 18-4; 19-2; 20-3; 21-4; 22-1; 23-1; 24-1; 25-3; 26-1; 27-2; 28-1; 29-2; 30-3; 31-1; 32-2; 33-1; 34-2; 35-4.

**రచయిత: షేక్ పీర్‌సాహెబ్**